17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024
పేజీలు : 11



రంగారెడ్డి : నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2024వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నాడు జరిగింది. ఈ కార్యక్రమం టీఎన్‌జీవో నాయకులు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరుగగా... ఈ కార్యక్రమంలో సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా కార్యదర్శి నాగభూషణం దుర్గన్న, జయమ్మ, స్వరూప, దుర్గమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి వనాల

# అభివృద్ధి భేష్

- గ్రామాలలో నర్సరీల నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేసిన అంకిత్ విశ్వకర్మ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జలశక్తి అభియాన్ డిప్యూటీ సెక్రెటరీ అంకిత్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో జలశక్తి అభియాన్ ద్వారా నీటిని నిల్వ ఉంచే ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోరు బావులు, చెరువుల, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, వరి పంటలు, పండ్లు, పువ్వులు సాగు చేస్తున్న విధానాన్ని గత రెండు రోజుల పర్యటనలో తమ బృందం పరిశీలించిందన్నారు. ఈ అంశంపై శాస్త్రవేత్త అంకిత్ విశ్వకర్మ మాట్లాడుతూ... నీటి నిల్వలను పెంచుకోవడం కోసం జిల్లాలో అభివృద్ధి చేస్తున్న వ్యక్తిగత ఇంకుడు గుంతలు పరిశీలించామన్నారు. పలు గ్రామాలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, అడిషనల్ పిడి నీరజ, వ్యవసాయ శాఖ అధికారి గీత రెడ్డి, ఉద్యానవన శాఖ, అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారి బన్సీలాల్, మిషన్ భగీరథ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో అక్రమంగా ఇటుక బట్టీల తయారీ..

-నిబంధనలు బేఖాతర్ - ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న వ్యాపారులు - పట్టించుకోని అధికారులు

**కుల్కచర్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటుక తయారీ జోరందుకుంది. అడవిలో ఉన్న చెట్లను నరికి ఇటుకలకు ఉపయోగిస్తున్నారు. ఎటువంటి అనుమతుల లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తూ నిబంధనలకు ఉల్లంఘిస్తున్నారు. వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్తును హారితహారం కింద నాటిన చెట్లను విచ్చలవిడిగా నరికి తమ వ్యాపారానికి అనుగునంగా వాడుకుంటున్నారు. మట్టి కోసం చెరువుల్లో తవ్వకాలు చేపడుతున్నారు. కుల్కచర్ల మండలంలో పలుచోట్ల ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకబట్టీలపై, సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం.**





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః కుల్కచర్ల మండలంలో పదుల సంఖ్యలో ఇటుక బట్టీలు. ఎటువంటి అనుమతులు లేకుండా వెలిసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బట్టీలను ఏర్పాటు చేయాలంటే పట్టా భూముల్లో కాకుండా.. నాలా అనుమతి(కమర్షియల్ ల్యాండ్) తీసుకున్న ఇతర ప్రదేశాల్లో మాత్రమే చేయాలి. కుల్కచర్ల మండలంలో ఇవేమీ పట్టని ఇటుక వ్యాపారులు రైతులకు ఎంతో కొంత ఇచ్చి వారి పట్టాభూముల్లో ఏర్పాటు చేస్తున్నారు. పంటలు సాగు చేసుకునే రైతులను మభ్యపెట్టి వారి పంటపొలాల నుంచి మట్టిని తీసుకుంటూ ఇటుకలు తయారు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని చెరువుల్లో అక్రమంగా మట్టిని తవ్వుతూ ఇటుకల తయారీకి ఉపయోగిస్తుండటం కనిపిస్తుంది. ముఖ్యంగా మండలంలోని అంతారం గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన ఇటుక బట్టీని నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇక్కడ బట్టీల నిర్వహణ కొనసాగుతుంది. మిగతా 3లో

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, వేతన సవరణలపై త్వరగా ప్రకటన చేయండి

**రవాణాశాఖ మంత్రిని కోరిన టీజేఎంయూ రాష్ట్ర కమిటి**



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః ఆర్టీసిని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి వేతన సవరణలపై త్వరగా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్ర యావత్తు ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వం అందించే శుభవార్త కొరకు ఎదురు చూస్తున్నారని, టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో సంపూర్ణంగా విలీనం చేసి రావాల్సిన రెండు పీఆర్సీలు, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు నెలలు కావస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయాలని, పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే అమలు చేస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులు సంతోష పడుతారని పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంపై స్పందిస్తూ ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం వెంటనే తీసుకుంటామని కొద్దిగా సంయమనం పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు డివీకే రావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పున్న సీనయ్య , స్వాములయ్య, గోలి రవీందర్ తదితరులు ఉన్నారు.

# టార్గెట్ వికసిత్ భారత్

- సకలజనుల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయం
- కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం జరిగే విధంగా... సకల జనుల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా నేడు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ అభివృద్ధి చెందిన భారతదేశానికి నాలుగు స్తంభాలుగా భావించే యువత, పేద ప్రజలు, మహిళలు, రైతులు... ఇలా అందరినీ సాధికారత చేసేవిధంగా ఉందని ఆయన అన్నా. ప్రపంచ దేశాలు కరోనా తర్వాత ఆర్థిక సంక్షోభంలో కూరుకొని కొట్టుమిట్టాడుతుంటే... భారతదేశంలోని మోడీ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి పథంలో నడుస్తూ... భారతదేశవ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిందని అభిప్రాయపడ్డారు. 2013-14 ఆదాయపు పన్ను పరిమితి రూ.2.2 లక్షల వరకు ఉండేదని, కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అది నేడు రూ.7 లక్షల వరకు పరిమితిని పెంచారని అన్నారు. ఆయుశ్మాన్ భారత్ క్రింద రూ.7,500 కోట్లు ప్రకటించి దేశంలోని నిరుపేదలకు ఓ భరోసానిచ్చిందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని తెలంగాణలో కూడా విస్తృతంగా వినియోగించుకునేలా స్థానిక ప్రభుత్వం శ్రద్ధ వహించాలని నర్సింహ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణ రైల్వేకి రూ.5,071 కోట్ల భడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామనని తెలిపారు. 300 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌తో పాటు రూఫ్‌టాప్ సోలార్ ఎనర్జీతో గృహ అవసరానికి సరిపడే విద్యుత్ వినియోగంతో పాటు మిగులు విద్యుత్ విక్రయించుకునే అవకాశం కల్పించడం అంటే ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నిదర్శనమని నర్సింహ్మారెడ్డి వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టనుందని నర్సింహ్మారెడ్డి తెలిపారు.

# 4న ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ

## కృతజ్ఞత సభకు హాజరు కావాలని స్పీకర్, మంత్రికి ఆహ్వానం

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి1) : ఈనెల 4న చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రికి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి జూపల్లి కృష్ణారావులను మర్యాదపూర్వకంగా కలిసి సభకు హాజరు కావాలని ఆహ్వానించారు.





ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ ఈదులపల్లి రాములు,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ కరికె మల్లేష్, కుమ్మరి చెన్నయ్య, మండల కార్యదర్శి శివగల సత్యానందం, సంపత్‌కుమార్, చేవెళ్ల నియోజకవర్గం నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**-కల్లబొల్లి కబుర్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ శిరీష**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి1) : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ శిరీష డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు అవుతున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కల్లబొలిల కబుర్లు, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఎలాంటి న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. రెండు నెలలు గడుస్తున్నా విద్య వ్యవస్థపై ప్రభుత్వం ఎలాంటి హామీలు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులను పట్టించుకోకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. .

# నేత్రదానంతో మరొకరికి వెలుగు

**-నేత్రదానం చేసిన ఇక్కారెడ్డిగూడ రుక్కమ్మ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి1) : తాను చనిపోతు ఈ లోకంలో మరొకరికి కంటి వెలుగు నిచ్చేందుకుగాను నేత్ర దానం చేసిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని ఇక్కారెడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఈసంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని ఇక్కారెడ్డిగూడ గ్రామానికి చెందిన గణపతి రుక్కమ్మ (80) గత నెల 31వ తేదిన ఆనారోగ్యంతో రాత్రి సమయంలో ఇంటి వద్దనే మృతి చెందింది. అయితే 2015సంవత్సరంలో మరణించినంతరం నేత్రాలను తీసుకెళ్లాని అంగీకారం ప్రకారం బతికి ఉన్నప్పుడు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రదానం చేస్తానని, మరణంతరం తీసుకోవాలని సంతకం చేశారు. దీంతో మృతురాలు కుమారులు రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు హైదరాబాద్ నగరంలోని ఎల్వీప్రసాద్ ఆసుపత్రి వైద్యులకు సమాచారం అందించారు. దీంతో ఆసుపత్రి వైద్యులు ఇక్కారెడ్డిగూడ గ్రామానికి వచ్చి గణపతి రుక్కమ్మ రెండు నేత్రాలను తీసుకెళ్లారు. అయితే ఇదే మాదిరిగా గ్రామంలో ఇప్పటి వరకు 15మంది నేత్రదానం చేశారని గ్రామ యూత్ అధ్యక్షులు గణపతి చంద్రశేఖర్‌రెడ్డి(రాజు) తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో చనిపోయిన వారి నేత్రాలను ఆసుపత్రులకు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎల్వీప్రసాద్ ఆసుపత్రి వైద్యులు, మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## వట్టినాగులపల్లిలోని 2వ వార్డులో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ అభ్యర్థి బీ.విష్ణువర్ధన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : వట్టినాగులపల్లిలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని కౌన్సిలర్ అభ్యర్థి బీ.విష్ణువర్ధన్ అన్నారు. గురువారం వట్టినాగులపల్లి 2 వ వార్డులో డ్రైనేజీ సమస్య ఉండటంతో విష్ణువర్ధన్ బక్కని సాయితో కలిసి పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అన్ని సమస్యలపై శాశ్వత పరిష్కారానికి చొరవ చూపుతానని వెల్లడించారు. ఇంకా స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.

# శ్రీనివాస్‌నగర్ కాలనీలో పశువుల దొడ్డిని తొలగించాలి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో పశువుల దొడ్డిని తరలించాలని కాలనీ అధ్యక్షులు నాగేష్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌నగర్ కాలనీలో పశువుల దొడ్డిని తరలించాలని బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్రను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. బీజేఎంసీ శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివాసాల మధ్యలో పశువుల దొడ్డి కారణంగా తీవ్ర ఇబ్బందులను స్థానికులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ కాలనీలో నివాసాల మధ్యలో ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మధ్యకాలంలో పశువుల దొడిని ఏర్పాటు చేశారన్నారు. దీని కారణంగా చుట్టుపక్కల ప్రాంతంలో తవ్ర దుర్గంధ వాసనతో పాటు దోమల బాధ ఎక్కువైందని అసహనం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో నుంచి పశువుల దొడ్డిని వెంటనే తరలించాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకారం అందిస్తాం

**సర్పంచ్ గొరిగె కళమ్మరాజు**



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): గ్రామ అభివృద్ధికి ఎల్లప్పడు సహకారం అందిస్తామని సర్పంచ్ గొరిగె కళమ్మ రాజు అన్నారు. మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామంలో రోడ్డు వెడల్పుతో పాక్షింగా ఇళ్ళు కోల్పోయిన కుటుంబాలకు నష్ట పరిహారంతో పాటు, గ్రామ పంచాయతికి 16 సీసీ కెమెరాలు అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సీసీ కెమెరాలను సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, 5 సంవత్సరాలలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎంతో కృషి చేశారని అభినందించారు. గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలు, పాలకవర్గం, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్‌రెడ్డి, వార్డు సభ్యులు అచ్చున మల్లయ్య, ఎడ్ల అమరేందర్‌రెడ్డి, గండు మహేందర్, తులువ మహేందర్, బండారు సువర్ణ బరప్ప, అల్లం తిరుమల వీరేష్, పి.జ్యోతికృష్ణ, వి.తిరుమలమ్మ, నాయకులు శకరి తిరుపతయ్య, పొన్న అంజయ్య, అచ్చన్న పాండు, గొరిగె జంగయ్య, రావుల జంగయ్య, అండేకార్ సురేందర్, గుర్రం యాదరిగి, గౌర శ్రీశైలం, సూర ప్రభాకర్, గండు సురేష్, గొరిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలి

**హైదర్‌షాకోట్‌లో ఆందోళన చేపట్టిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ టవర్‌ను తొలగించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సెల్ టవర్‌ను తొలగించాలని పలుమార్లు కార్పోరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. సెల్ టవర్ ను నివాసాల ముందు ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వైద్య అధికారులు చెబుతున్నా పట్టించుకోకుండా బలవంతంగా స్థానికుల అనుమతి లేకుండా సెల్ టవర్‌ను ఎలా ఏర్పాటు చేస్తారన్నారు.

వెంటనే కమిషనర్ స్పందించి తాత్కలికంగా సెల్ టవర్ పనులను నిలిపివేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్‌షాకోట్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో అక్రమంగా ఇటుక బట్టీల తయారీ

మొదటిపేజీ తరువాయి...


మట్టితో తయారు చేస్తున్న ఇట్టుకలు

ఇటుక బట్టీని కాల్చేందుకు హరితహారం చెట్లను విచ్చలవిడిగా నరికి కాలుస్తున్నారు. ఆ సమయంలో వెలువడే పొగతో వాహనదారులు ఇబ్బందులకు గురువుతున్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు.

★ఎటువంటి అనుమతులు లేవు....

ఇటుక బట్టీ ఏర్పాటు చేయాలంటే పరిశ్రమలశాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మికశాఖ, రవాణశాఖ, విద్యుత్తుశాఖ, తదితర శాఖల నుంచి అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కుల్కచర్ల మండలంలో లో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల్లో ఇవేవీ కనిపించవు. పట్టాభూముల్లో ఏర్పాటు చేయటమే కాకుండా స్థానికంగా అందుబాటులో ఉండే వనరులన్నీ ఉపయోగించుకుంటూ కొనసాగిస్తున్నారు. ఏళ్లుగా వ్యాపారం కొనసాగుతున్నా.. అధికారులు మామూలుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అడవి శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. వీటిల్లో ఏ ఒక్క అనుమతి లేకున్నా సదరు నిర్వాహకులపై చర్యలు తీసుకోవటంతో పాటు, బట్టీలను సీజ్ చేసే అధికారం మండల రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ ,అధికారులు ఉన్నా ఇప్పటివరకు ఒక్క బట్టీపై చర్యలు తీసుకోలేదు. గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా బహిరంగంగా వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం వ్యవసాయం కోసం 24గంటల పాటు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుంటే.. ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్తును తమ వ్యాపారానికి వాడుకుంటున్నారు. ఇటుక బట్టీ నిర్వహణకు నీరు అధికంగా అసవరం ఉంటుంది. పట్టా భూముల్లో ఉండే వ్యవసాయ బోరుబావుల నుంచి పైపులు వేసుకొని ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు. ఇటుకబట్టీల వద్ద ఉచిత విద్యుత్తు చౌర్యం జరుగుతున్నా విద్యుత్తుశాఖ అధికారులు అటువైపు కూడా చూడరని, రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లులు చెల్లించని రైతుల మోటార్ల కనెక్షన్లు తొలగించే అధికారులు, విద్యుత్తు చౌర్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

★ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు..

★తహసిల్దార్ మురళీధర్



ఇటుక వ్యాపారం కొనసాగించాలంటే గ్రామపంచాయతీతో పాటు మైనింగ్ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి. అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహణ కొనసాగిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా ఇటుక వ్యాపారం సాగిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. ఎవరికి కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు.

## రైతులు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేసుకోవాలి : రాజేందర్ రెడ్డి



షామీర్పేట్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి,01): భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వ ర్యంలో రైతులు సభ్యత్వ నమోదు చేసుకోవాలని జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి మండలం పోతారం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ని రైతులందరూ పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ వంగ హరి మోహన్ రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సంగెంకలాన్లో సర్పంచ్, వార్డు సభ్యులకు వీడ్కోలు


సంగెంకలాన్ గ్రామ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్తో పాటు వార్డు సభ్యులను, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

తాండూరు రూరల్ మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01)ః మండలంలోని సంగెంకలాన్ గ్రామంలో సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ తోపాటు ఉపసర్పంచ్ నాగమ్మ, వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ తోపాటు పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యాయులను గ్రామస్తులు పాఠశాల వద్ద ఘనంగా సన్మానించా రు. ఐదేళ్లపాటు మేఘనాథ్ గౌడ్ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని ఆయన సేవలు కొనియాడారు. ముందు రాబోయే రోజుల్లో మరిన్ని పదువులు పొంది ప్రజా సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, గ్రామ పెద్దలు బస్వరా జాపాటిల్, సోంశేఖర్, అమర్నాథ్ గౌడ్ తదితరులున్నారు.



## పంటల వివరాలు నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



తాండూరు రూరల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01)ః మండలంలోని సంగెంకలాన్ గ్రామ శివారులో ప్రస్తుతం ఏయే పంటలు పండిస్తున్నారనే దానిపై జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ గురువారం పరిశీలించారు. క్రాప్ బుక్కింగ్లో భాగంగా గ్రామ శివారులోని రబీ కంది పంట పరి శీలించి వాటి దిగుబడి, పంట విస్తీర్ణం, పంటలకు ఎలాంటి రసాయనిక మందులు, ఎరువులు ఎంత మోతాదులో వాడాలనే విష యాలపై రైతులకు సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లాలోని పూడూరు మండలం గొంగుపల్లి, తాండూరు మండలం సంగెంకలా న్లో పంటల వివరాల నమోదు చేసేందుకు ఈ గ్రామాలు కేటాయించారని, అందులో భాగంగానే సందర్శించి సమగ్ర వివరాలు న -మోదు చేసుకున్నట్లు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి పూలాభిషేకం చేసిన అవుశాపూర్ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి

- పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం చేసిన కావేరి మచ్చేందర్ రెడ్డి
- కావేరి మచ్చేందర్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు తెలిపిన గ్రామపంచాయతీ సిబ్బంది
- పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి
- పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ అందజేత
- భవిష్యత్తులో కూడా వారికి నా వంతు సహాయ సహకారాలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 01):మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి పదవీకాలం పూర్తయిన సందర్భంగా వారితో పాటు ఐదు సంవత్సరాలు పాటు పారిశుద్ధ్య కార్మికులు గ్రామ పరిశుభ్రతకై కృషి చేసిన సందర్భంగా గురువారం వారికి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా పారిశుద్ధ్య కార్మికులను శాలువా సన్మానించి పూలాభిషేకం చేశారు. అనంతరం వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావేరి మచ్చేందర్ రెడ్డి ని పారిశుద్ధ్య కార్మికులు శాలువా, పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కావేరి మచ్చెందర్ రెడ్డి మాట్లాడుతూ




పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని, కరోనా సమయంలో కూడా చక్కగా పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా వారికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మచ్చేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, బసవరాజు గౌడ్, సత్యనారాయణ రెడ్డి, గుండె నరేష్, సాయిలు, కాసుల వెంకటేష్ గౌడ్,గడిల వెంకటేష్ గౌడ్, మహేష్, గుమ్మడి ప్రవీణ్, బాలకృష్ణ, సురేష్,రాము , బిల్ కలెక్టర్ ఆనంద్, కంప్యూటర్ అసిస్టెంట్ రేణుక, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘట్‌కేసర్ మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

ఘట్‌కేసర్/ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 01):గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవి కాలం నేటితో ముగియనుండడంతో మండలంలోని 11 గ్రామపంచాయతీలకు వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ఉత్తర్వులు జారీ చేశారు. అంకుశాపూర్‌కు ఘట్‌కేసర్ ఎంపీడీవో అరుణ, అవుశాపూర్‌కు జిల్లా హార్టికల్చర్ అధికారిని నీరజ గాంధీ, చౌదరిగూడకు డిఆర్ డిఓ అధికారిని కె. పద్మజారాణి, ఎదులాబాదుకు ఘట్‌కేసర్ ఎంపిఓ బి. నందకిషోర్, ఘనపూర్‌కు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. సరిత, కాచవాని సింగారంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. దేవాసాయం, కొర్రెములకు డిప్యూటీ తహసిల్దార్ ఒ. రఘునందన్ రెడ్డి, మాదారం కు జిల్లా యూత్- స్పోర్ట్స్ అధికారి బి. బలరామారావు, మర్పల్లిగూడకు జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి జి. వినోద్ కుమార్, ప్రతాప్ సింగారం కు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి. కేషురాం, వెంకటాపూర్ కు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి సరితను నియమించారు.

# నబిల్ కాలనీ వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

▶▶ 14 కాలనీల ప్రజలకు ప్రయోజనం ▶▶ 6 కోట్ల 40 లక్షలతో ఎస్ఎన్ డిపి నాలా పనులకు శ్రీకారం

▶▶ రెండు సంవత్సరాలుగా వరద సమస్యతో సతమతమైన కాలనీ ప్రజలు ▶▶ నేడు వరద ముంపు సమస్యకు చెక్ :ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి01):ఎస్ఎన్ డిపి నాలా పనులతో నబిల్ కాలనీ వరద సమస్యకు శాశ్వత పరిష్కారంతో పాటు, 14 కాలనీల ప్రజలకు ప్రయోజనం కలగనుందన్నారు మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని నబిల్ కాలనీలో 6 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఎస్ఎన్ డిపి నాలా పనులకు గురువారం శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. శివార్లలో చెరువుల వద్ద వరద ముంపు సమస్య పరిష్కారానికి నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎస్ఎన్ డిపి నాలాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కుంతమోని కుంట నుండి గుర్రం చెరువు వరకు 10 కోట్లతో పనులు జరుగుతున్నాయి అన్నారు. చంద్రాయణగుట్ట నుండి వచ్చే డ్రైనేజీ నీరు నబిల్ కాలనీ మీదుగా కుంతమోని కుంట నాళాలో కలపాలని చూసిన రెండు వైపులా నుండి నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రత్యేకంగా అరు కోట్ల 40 లక్షలతో సైడ్ బాక్స్ నాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నబిల్ కాలనీ వరద సమస్యకు శాశ్వత పరిష్కారంతో పాటు 14 కాలనీల ప్రజలకు ప్రయోజనం కలగనందున్నారు. ఎస్ఎన్ డిపి నాలా పనులతో వరద ముంపుకు శాశ్వతంగా చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలుగా వరద సమస్యతో సతమతమవుతూ, తీరుస్తారనే నమ్మకంతో ఎన్నికల్లో కూడా తన వెంట నడిచిన కాలనీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, వైస్ చైర్మన్ ఫర్హానాజ్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వసంత,డిఈ వెంకన్న, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నబిల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల దేవునిపల్లి పుణ్యభూమి...

▶▶ అమర జవాన్ చంద్రశేఖర్ త్యాగం వృధా కాదు... ▶▶ అమర జవాన్ చంద్రశేఖర్‌ను స్మరించుకోవడం ఆనందదాయకం

▶▶ జవాన్ నీరటి చంద్రశేఖర్ విగ్రహాన్ని అవిష్కరించిన ఎమ్మెల్యే ▶▶ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01 ) : దేశ సేవ కోసం ప్రాణాలు అర్పించిన వీరజవాన్ నీరటి నీరటి చెంద్రశేఖర్ ముదిరాజ్ సొంత గ్రామం తిరమల్ దేవునిపల్లి పుణ్యభూమిగా మారిందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కొనియాడారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని తిరమల్ దేవునిపల్లి సొంత గ్రామంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అమర వీరా జవాన్ చెంద్రశేఖర్ విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ సందర్బంగా చెంద్రశేఖర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం సమావేశంలో శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... దేశ సేవకోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యోగం చేయాడానికి నిర్ణయించుకున్నప్పుడే వారి వారి కుటుంబ సభ్యులు ఎంతో గొప్ప మనసు ఉన్నట్టు అర్థం అవుతుందని ఏ సందర్బంలో ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తుందో తెలియని స్థితిలో ఉద్యోగం చేసే అమర జవాన్‌లకు సెల్యూట్ చేస్తున్నట్టు ఆయన పేర్కోన్నారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారు. కాబట్టి ఆరోజు జన సందోహం జేజేలు పలికిన విదానం ఈ దేశాన్ని అంతటిని కదిలించిందని అ కుటుంబానికి కన్నీటి శోకం మిగిల్చినప్పటికి దేశ ప్రజల గుండెల్లో అమర జవాన్‌గా నీరటి చెంద్రశేఖర్ నిలిచిపోయాడని ఆయన కొనియాడారు. అమర జవాన్ కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరా జవాన్ చెంద్రశేఖర్ త్యాగం మరవలేనిది అని కొనియాడారు. నీ రూపాన్ని నిలువెళ్ళ కొలుచుకుంటామ్ అని అన్నారు. అమర జవాన్ నీరటి చెంద్రశేఖర్ కుటంబానికి మా వంతు బాద్యతగా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. వీర





జవాన్ చెంద్రశేఖర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సర్పంచ్‌లు తరాలుగా గుర్తుండిపోతారు

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): గత ఐదు సంవత్సరాలలో సర్పంచ్ లు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు తరాలు మారిన.... యుగాలు గడిచిన చరిత్రలో గుర్తుండిపోయే విధంగా మార్చారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు కేసీఆర్ గారి మానస పుత్రిక పల్లె ప్రగతి ఫలాలు పల్లెలకు చేర్చిన అభివృద్ధి యోధులు అని కొనియాడారు. నర్సరీలు, డంపింగ్ యార్డులు,పల్లె ప్రకృతి వనాలు,ట్రాలీలు,ట్యాంకర్లు,ట్రాక్టర్లు, వైకుంఠ దామాలు,క్రీడా ప్రాంగణాలు,రైతు వేదికలు,స్వచ్ఛ గ్రామాల సృష్టికర్తలు మారారని అన్నారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేశారు....గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారని కి. ఐదేళ్ల పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న సర్పంచ్లకు,ఉప సర్పంచ్లకు,వార్డు సభ్యులకు ఎమ్మెల్యే సబితా రెడ్డి అభినందనలు తెలిపారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది

## - త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో వైష్ణవి గార్డెన్లో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసే సమయంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. సంస్థ అభివృాఎద్ధి కొరకు శ్రమించిన వారికే ఏనాటికైనా పదవులు దక్కుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతోమంది సామాజిక వర్గ నాయకులను గుర్తించి ఉన్నత పదవులు కట్టబెట్టారని అన్నారు. సంస్థలో ఓర్పు సహనంతో ఉండటంవలనే కేంద్ర ప్రభుత్వం గుర్తించి త్రిపుర గవర్నర్ గా నియమించడం ఆనందంగా ఉందన్నారు. గవర్నర్ పదవి చేపట్టడం వలన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా పనిచేయడమే గాక గిరిజన హక్కుల సాధన కొరకు, బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాలు, పల్స్ పోలియో, ఎయిడ్స్ నిర్మూలన వంటి కార్యక్రమాలను చేపట్టడానికి దోహదపడతాయని సూచించారు. సంస్థ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సామాన్య ప్రజల అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం త్రిపుర గవర్నర్ గా ఆత్మీయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, నరసింహారెడ్డి, అర్జున్ రెడ్డి, అందే శ్రీరాములు, నాయిని సత్యనారాయణ, ముత్యాల భాస్కర్, దండెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి01): యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, శ్రీరామ కాలనీ, తుల్జా భవాని వైన్స్ సమీపంలో నివాసముంటున్న వడ్ల నాగమణికి ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె కుమార్తె వడ్ల రాజేశ్వరి 19సంవత్సరాలు. ఒక సంవత్సరం నుండి చదువును ఆపేసి ఇంట్లోనే ఉంటుంది. గత నెల 31న ఉదయం 8:గంటలకు వడ్ల నాగమణి ఆమె భర్త పనికి వెళ్లారు. ఆమె భర్త మధ్యాహ్నం 1:00గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు ఆ సమయంలో ఆమె కుమార్తె ఇంట్లో అందుబాటులోనే ఉంది. అదే రోజు 4:30గంటలకు ఆమె కుమారులు పాఠశాల నుండి ఇంటికి వచ్చినప్పుడు ఆమె కుమార్తె ఇంట్లో కనిపించలేదు. ఈ విషయమై ఆమె కుమారులు ఫోన్ చేయగా, వెంటనే వడ్ల నాగమణి ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తన కూతురు కనిపించలేదు. దీంతో ఆమె చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని వడ్ల నాగమణి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ వైద్య విద్యా కళాశాల ఏర్పాటుకు

# స్థల సేకరణ వివరాలు అందించాలి

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభుత్వాసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): కొడంగల్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ వైద్య విద్యా కళాశాల ఏర్పాటుకు అధికారులు స్థల సేకరణ వివరాలను అందించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో వైద్య విద్యా, నర్సింగ్, ఫార్మాసిటి, ఫిజియోథెరఫి కళాశాలల ఏర్పాటు, కొడంగల్ మండలం ఉడిమేశ్వరం సమీపంలో చేపట్టనున్న బీసీ గురుకుల పాఠశాల, అప్పాయిపల్లి, బొంరాస్‌పేట్, నాగిరెడ్డిపల్లి గ్రామాల పరిసర ప్రాంతాల్లోని భూములను కిమ్స్ డైరెక్టర్ విమల థామస్, వైద్య విద్యా డైరెక్టర్ డాక్టర్ శివరాంలతో కలిసి అదనపు కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలించిన భూములకు సంబంధించి విస్తీర్ణం, మ్యాప్‌లతో వివరాలను అందించాలన్నారు. నివేదికలు సమర్పిస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కొడంగల్ 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆసుపత్రి ఆవరణలోని స్థలాన్ని కిమ్స్ డైరెక్టర్ విమల థామస్ సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆసుపత్రిని పరిశీలించి ఇప్పటికే వినియోగించుకుంటున్న స్థలం, అదనంగా నిర్మాణం చేపట్టేందుకు వీలుగా ఖాళీగా ఉన్న స్థలం వివరాల మ్యాప్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కుంచారం వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రప్రియ, వైద్యులు సీహెచ్ వీణ, సాకేత్, బీసీ గురుకుల పాఠశాల రీజినల్ కో ఆర్డినేటర్ యాదయ్యగౌడ్, ప్రిన్సిపాల్ శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**గో రక్షణ కోసం పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు**



పాదయాత్రకు బయలుదేరుతున్న శివ స్వాములు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):గో సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పలువురు అన్నారు. అఖిల భారత హిందూ సమాజం ఆధ్వర్యంలో గోసంరక్షణ కోసం గురువారం కుల్కచర్ల నుండి శ్రీశైలంకు వంశీ కార్తీక్ గురుస్వామి, చేన్నయ్య గురుస్వామి, ఐలగారి కృష్ణయ్య గురుస్వామి ఆధ్వర్యంలో భారీ ఎత్తున శివ స్వాములు పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రను మండల నాయకులు ప్రారంభించారు. పాదయాత్రను ప్రారంభించిన వారిని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు గాదే మహిపాల్ ముదిరాజ్, కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ, పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, భారత్ గ్యాస్ నిర్వాహకులు కాంగారి అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



సర్పంచ్‌లను పూలమాలలు, శాలువాలతో
సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లను సన్మానించారు. గురువారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మండలంలోని ఇందనూర్, పెద్దనందిగామ, చిట్లపల్లి, హస్నాబాద్, రావులపల్లి, పోచమ్మతండా, హుసేన్‌పూర్ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, శారదమ్మ, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, బీ.పకీరప్ప, రమేశ్‌రెడ్డి, అనంతమ్మ, శంకర్‌నాయక్‌లను ఎంపీపీ ముద్దప్పదేశ్ ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సోమశేఖర్, ఎన్గుల భాస్కర్, అంబయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, అమరేందర్‌గౌడ్, సత్తిరెడ్డి, సంజీవ్, ప్రకాశ్‌రాజ్, అబ్బులప్ప, రమేశ్‌బాబు, శేఖర్, చెన్నప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ పంచాయతీ సర్పంచ్, పాలవర్గ సభ్యులకు సన్మానం



సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానించిన గ్రామస్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గురువారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ సర్పంచ్ బీ.పకీరప్ప, పాలక వర్గ సభ్యులను పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌గా అవకాశం కల్పించడంతో ఐదేళ్ల పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని సర్పంచ్ బీ.పకీరప్ప అన్నారు.ఎంపీడీవో పాండు, ఎంపీవో శ్రీనివాస్, గ్రామస్థులు రిటైర్డ్ ఎస్టీవో హన్మంతు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, దుద్యాల అంజిలయ్య, కోడగంటి రాములు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న లక్ష్మిని సన్మానించిన సర్పంచ్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 31):
జాతీయ స్థాయి ఉత్తమ పారిశుధ్య కార్మికురాలిగా దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హస్నాబాద్ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు లక్ష్మిని సన్మానించారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీలో సర్పంచ్ బీ.పకీరప్ప, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి ఆమెను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, హన్మంతు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోరైటప్ తెలంగాణారాష్ట్ర ఓట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉపాద్యాక్షులుగా పైలు.నర్సిములు.

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి01)తెలంగాణా హెల్త్ యాండ్ మెడికల్‌ఓట్ సోర్సింగ్‌ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షులుగా పైలు నర్సిములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణాలోని ఏ ప్రాంతంలోనైనా ఎవ్వరికైనా ఏలాంటి ఇబ్బందులున్న తముకు సమాచారం ఇస్తే తక్షనమే పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు నాపైనా ఇంత పెద్దబాధ్యత పెట్టిన భిక్షపతి.రఫియేద్దీన్,శాంతకుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు

**వికారాబాద్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి01) : జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ దివ్యాంగ విద్యార్థుల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత ధ్రువ పత్రాలను జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో అందజేయాలని, పూర్తి వివరాలకు '919502912981 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరిలో మానవత దృక్పథం కలిగి ఉండాలి

**★ డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**



ఆర్థిక సహాయం అందిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):ప్రతి ఒక్కరిలో మానవత దృక్పథం కలిగి ఉండాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన శివని హన్మయకు ముగ్గురు ఆడ కూతుర్లు ఉన్నారు. పై చదువులు చదివించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో మానవత దృక్పథంతో మాదారం గ్రామానికి చెందిన సాయిరాం అనే యువకుడు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, జోగు వెంకటయ్య గౌడ్, మ్యాజిక్ బస్ మండల కోఆర్డినేటర్ నరసింహులు గౌడ్, వెంకటయ్య, నాగని బిచయ్య, బాలకృష్ణ గౌడ్, పిట్ల నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా అడ్వయిజరి మెంబర్‌గా సాయిబాబ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా అడ్వయిజరి మెంబర్‌గా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన సాయిబాబను నియమించారు. ప్రధానమం త్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్ ఆధ్వర్యంలో గల స్వయం ప్రతిపత్తి విభాగమైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వికారాబాద్ జిల్లా అడ్వయిజరి మెంబర్ గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు.

## బండవెల్కిచర్ల సర్పంచ్ శిరీషా భర్త మృతిపట్ల నివాళులు



లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధిహామి సిబ్బంది.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):బండవెల్కిచర్ల సర్పంచ్ శిరీషా భర్త లక్ష్మారెడ్డి మృతిచెందడం పట్ల ఉపాధిహామి సిబ్బంది గురువారం కార్యాలయలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. బండవెల్కిచర్ల గ్రామ పరిధిలో ఉపాధిహామీ పనుల నిర్వహణలో మరియు ఉపాధిహామి సిబ్బందికి ఒక కంప్యూటర్ను స్వంత డబ్బులు అందించిన గొప్ప వ్యక్తీ లక్ష్మారెడ్డియని ఏపీఓ వెంకటేష్ తెలిపారు.

# లేమామిడి గ్రామ సర్పంచి శ్రీశైలం గౌడ్‌కు ఘన సన్మానం

- పదవీ కాలం ముగిసినందుకు సన్మానాలు
- ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా గ్రామానికి సేవలందించినందుకు సన్మానించిన గ్రామ పెద్దలు గామస్తులు
- గామస్తులకు అభినందనలు తెలిపిన శ్రీశైలం గౌడ్
- వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఉండి మరెన్నో సేవలందించాలని గ్రామస్తుల కోరిక



కేశంపేట్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 1): గత ఐదు సంవత్సరాలు గ్రామ అభివృాఎద్ధికి సేవ కార్య క్రమాలు క్రీడాలు యువలకు సూచనలు సలహాలు మరియు అభివృాఎద్ధి దిశగా గ్రామాన్ని ముందు ఉంచానని లేమామిడి సర్పంచ్ శ్రీశైలం గౌడ్ అన్నా రు. అభివృాఎద్ధిలో గ్రామాన్ని ముందు ఉంచారని యువకులు గ్రామ పెద్దలు జర్నలిస్టులు గ్రామపం చాయతీ సెక్రెటరీ అభినందించి శాలువా పూలమా లలతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తు లైన జర్నలిస్ట్ బి రమేష్ మాట్లాడుతూ... విద్యావంతుడైన శ్రీశైలం గౌడ్ గ్రామాన్ని ఎన్నో అభివృాఎద్ధి కార్య క్రమాలు చేశారని యువకులకు మంచి సూచనలు గ్రామంలో సేవా కార్యక్రమాలకు ముందుండి నడ పించాడని ఇలాంటి వ్యక్తి మళ్ళీ గ్రామాన్ని అభివృా ఎద్ధి దిశగా ఉంచాలని వచ్చే ఎన్నికల్లో సర్పంచిగా గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయ సింహ, మన్మథ రెడ్డి, జైపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి ,సురేష్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కావలి వెంకటేష్, జర్నలిస్ట్ దర్శన్ గౌడ్ బి రమేష్, మరియు వేణు, భాష డప్పు రామచంద్రయ్య, రాములు, బాలయ్య కరోబార్ యాదయ్య యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా

# బోసు పల్లి వీరేష్ కుమార్ నియామకం



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరగూడ గ్రామానికి చెందిన బోసు పల్లి వీరేశ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు నరసింహారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల జిల్లా అధ్యక్షులు చెల్లా నర్సింహారెడ్డి జారీచేసిన నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బోసుపల్లి వీరేష్ కుమార్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పదవికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు నియోజకవర్గ ఎమ్మెల్యేకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, భరత్ రెడ్డి, వెంకటేష్ , శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి తీసుకరావాలి

### సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబవరి 01): విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళికతో చదివి చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి తీసుకరావాలని సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసం, సాంస్కృతిక కార్యాక్రమాలకు ముగ్దులైన సర్పంచ్ ఇచ్చిన హామీతో ఉపాధ్యాయుల కోరిక మేరకు రూ.35 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టంమ్‌ను గురువారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందించారు. ఉపాధ్యాయులు భోదించిన పాఠాలను చక్కగా చదివి ఉత్తమ పలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడు తన వంతు సహకారం అందిస్తానని ఈసందర్భంగా సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్నీళ్ళ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి,వార్డు సభ్యులు సన్నీళ్ల వవన్ కుమార్, శ్రీలత యాదగి, సంతోష నర్సింహ, జలంధర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, మహేందర్, సురేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాండ అభివృాఎద్ధికి ఎంతగానో కృాషి చేశా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 1 : మేడిగడ్డ గ్రామపంచాయతీని ఎంతో అభివృాఎద్ధి చేశానని సర్పంచ్ అంబర్ సింగ్ అన్నారు. గురువారం కేఎస్‌ఆర్ జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ గ్రామపంచాయతీ ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తమ పదవి కాలంలో సంక్షేమం అభివృాఎద్ధికి పాటుపడటంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటేనే ప్రజా మన్ననలు పొందగలుగుతారని కె.ఎస్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా పదవి అలంకారం కాదని బాధ్యత అని గుర్తు చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి చేసిన సేవలు ఎన్నో గొప్ప పనులు ఉన్నాయన్నారు. గ్రామ అభివృాఎద్ధి కోసం ఎంతగానో కష్టపడ్డారన్నారు. చేసిన పనులకు బిల్లులు వచ్చిన రాకున్నా గ్రామ అభివృాఎద్ధి లక్ష్యంగా ముందుకు సాగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య. జైరాం. సిమ్రాన్. కుమార్. మల్లేష్. నందు. హేమ. కిషన్. రఘు. రాజేష్. పాండు. మహిళలు పాల్గొన్నారు.



## సెల్ఫోన్ కేసులను ఛేదించిన పోలీసులు

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): సెల్ ఫోన్ కేసులను చేదించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ పై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపి 15 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు 3,50,000 గా ఉన్నట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో ముమ్మరంగా విచారణ జరిపి సెల్ఫోన్ చేయించిన క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ లు బాబు రావు, నాగేష్, కోటేశ్వరరావు, శ్రీలత, రిసెప్షనిస్ట్ కవితలను సీఐ పి ఆంజనేయులు అభినందించారు.

## సర్పంచ్‌లను సన్మానించిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 01): సర్పంచ్‌ల ఐదు సంవత్సరాల పదవికాలం పూర్తికావడంతో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి సర్పంచ్‌లను సన్మానించారు. గురువారం దెబ్బడగూడ సర్పంచ్ ఏనుగు శ్రావణి, కందుకూరు సర్పంచ్ సురసాని శమంతకమణిలను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, కృష్ణనాయక్, సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి,అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1) మండలంలోని చెన్నంపల్లి గ్రామపం చాయతీ పాలవక వర్గం సభ్యుల కు గ్రామస్తులు. పలువురు. ఘనంగా వీడ్కోలు పలికారు. జనవరి 31 తో సర్పంచ్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పి. శ్రీనయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఇటీవల ఉత్తమ మల్టి పర్పస్ వర్కర్ గా కలెక్టర్ నుండి పురస్కారం అందుకున్న మల్టిపర్పస్ వర్కర్ జంగయ్యను పాలకవర్గం కలిసి ఘనంగా సన్మానించారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1 ) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 1/1 వక్ఫ్ ల్యాండ్ లో బిక్కుమాండ్ల బుచ్చయ్య అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా అనధికార నిర్మాణం చేపట్టారని వాటిని మున్సిపల్ సిబ్బందితో కలిసి కూల్చివేసినట్లు కమిషనర్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ విషయమై వక్ఫ్ బోర్డ్ సీఈఓ ఆమనగల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్యాంసుందర్ కు వక్ఫ్ బోర్డు సీఈఓ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎలాంటి అనుమతులు లేకుండా వక్ఫ్ భూములలో అక్రమ నిర్మాణం చేపట్టడం జరిగిందని కమిషనర్ వివరించారు.

# సదాసీదాగ సర్వసభ్య సమావేశం

- పాల్గొన్నా జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి
- మహిళలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి
- సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పి చైర్పర్సన్ సునితా రెడ్డి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 01)ః మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో పటేల్ విజయ్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. 3 నెలల అభివృద్ధి పనులకు సబంధించిన వివరాలు సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం సర్పంచులు అంగన్వాడి సూపర్వైజర్ పై మరియు కరెంటు ఏఈ మహిపాల్ పై సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో మహిళలకు చట్ట సభల్లో రాజకీయపార్టీలు అవకాశం కల్పించాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఐదేళ్ల పాటు మహిళలు స్థానిక సంస్థల్లో ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చేలా పనిచేశారని కొనియాడారు. గతంలో జడ్పిటీసీలు, ఎంపీపీ లుగా పనిచేసిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేలు, సీఎం అయ్యారని ఆడవాళ్లు కూడా చట్టాలు చేసే ఆ స్థాయికి ఎదగాలని కోరారు. ప్రజా సేవ చేయడానికి పదవులే అక్కర్లేదని అన్నారు. జిల్లా పరిషత్ నుంచి అన్ని మండలాలకు నిధులు కేటాయించి సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించామని అన్నారు. ఇప్పుడు గతంలో నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా బాగా లనిచేశారని, ఇప్పుడు కొడంగల్ నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారు కాబట్టి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, జడ్పిటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎంపిడిఓ తిరుమల స్వామి ఆర్ఐ రవి కిరణ్ చంద్రశేఖర్ ఎంపీఓ రవీందర్ సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి

# పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

- పదవులు శాశ్వతం కాదు... ప్రజాసేవే ముఖ్యం
- పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘన సత్కారం
- పాలకవర్గానికి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



యాలాల్ మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01)ః యాలాల మండలం:పరిధిలోని జుంటుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బి వెంకట్ రెడ్డి పాలకవర్గం సభ్యులను పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా జుంటుపల్లి గ్రామనికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, జడ్పీ చేర్మెన్ సునీతమ్మ,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించాను అన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరించిన పాలకవర్గం సభ్యులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో పరిపాలన చేసే అవకాశం కల్పించిన గ్రామస్తులందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ఉప సర్పంచ్ శేఖర్ ఎంపీటీసీ స్వరూప రాణి వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఇతర ప్రజా ప్రతినిధులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్ కుమార్, ఎంపీటీసీ స్వరూప రాణి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్యాగరి శేఖరు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆశప్ప సీనియర్ నాయకులు విజయ్ కుమార్,నల్లనిగి రవీందర్ గౌడ్, కోయిలకొండ భీములు, వార్డు సభ్యులు ర్యాలపెట్ ఎల్లప్ప,గొల్ల రామచందర్, తిపమ్మ,జగదీష్,మంజుల, రాధిక,ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ గౌడ్ తదితర నాయకులు ఘనంగా సన్మానించారు.



# సర్పంచ్, ఉప సర్పంచ్లకు ఘన సన్మానం



పరిగి రూరల్, మేజర్న్యూస్ (ఫ్రిబ్రవరి 01)ః సర్పంచుల పదవి కాలం ముగిసిన సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఇబ్రహీంపూర్ గ్రామం తరపున గ్రామ ప్రజలు, యువకులు, గ్రామ పెద్దలు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత వాణిజ పన్నుల శాఖ అధికారి గంటా మనోహర్ రెడ్డి హాజరై సర్పంచ్ కమ్మరి నర్సమ్మ ,ఉప సర్పంచ్ గంటా నరేందర్ రెడ్డి వార్డ్ మెంబర్లను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ పదవి అనేది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు గ్రామంలోని యువకులు కూడా మా గ్రామానికి ఉత్తమ సర్పంచ్ అవార్డు పొంది ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ పదవిని చేపట్టినప్పటి నుంచి ఏ ఆపద సమయంలో అయినా ఫోను చేస్తే వెంటనే స్పందించి నేనున్నానని ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగింది ఈ రోజు గొప్ప సర్పంచికి సన్మానం చేయడం బాధగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కూడా పాల్గొని సర్పంచి చేసిన మంచి పనులకు ఆకర్షితులై వారికి సన్మానం చేయడం పట్ల బోరున విలపించారు సర్పంచి మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమానికి హాజరైన పెద్దలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బూరుగు అనంతయ్య,బిఆర్ఎస్ నాయకులు అంజలయ్య, గంట వెంకట్రాంరెడ్డి , రజనీకాంత్ రెడ్డి, మురహర రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ముజఫర్, రఫీ, కే. రవి, అర్. సత్తయ్య, కొత్త ఆషప్ప, సిద్దిక్, కే. రాఘవేందర్, నందిమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందు తున్న సర్పంచులకు మీడియా మిత్రుల ద్వారా ఘన సన్మానం



సర్పంచులను సన్మానం చేసిన మీడియా మిత్రులు.

పెద్దేముల్,మేజర్న్యూస్(ఫిబ్రవరి01)ఃపెద్దేముల్ మండల పరిధిలో 37 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ ల పదవులు గురువారంతో ముగియడం తో, పెద్దేముల్ మండల విలేకర్లు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమా నికి ముఖ్య అతిథులు గా తహసీల్దార్ కిషన్, ఎంపీడీఓ లక్ష్మప్ప, పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్, ఎంపీవో షేక్ సుస్మా, ఆర్ఐ రాజారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ.. ఎక్కడా లేని విదంగా మీడియా మిత్రులు ఈ విదంగా సన్మానం చేయడం చాలా గర్వ కారణం అని, దీన్ని బట్టి పెద్దేముల్ మీడియా మిత్రులు ఎంత మంచి మనసున్న వారో అర్థం అవుతుంది అని కొనియాడారు. సన్మానం చేసిన ముకుంద్ రెడ్డి, (సాక్షి),వరప్రసాద్ గౌడ్ (వార్త),లక్ష్మా రెడ్డి (ఆంధ్ర ప్రభ),వెంకట్ రెడ్డి (సూర్య ),గౌస్ (నమస్తే తెలంగాణ),రమేష్ (మన తెలంగాణ),శ్రీనివాస్ (ప్రజా జ్యోతి ),రాములు (భూ విజన్) లకు అందరూ కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్ఐ కాశీనాథ్.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేడిపల్లి సిఐ గోవింద రెడ్డికి సన్మానం



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 01) : నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేడిపల్లి సిఐ గోవింద రెడ్డిని ఘట్కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కిన్నెర జంగయ్య, వార్డు సభ్యురాలు కిన్నెర లక్ష్మీశ్రీ దంపతులు గురువారం మర్యద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 01 : సిఐని సన్మానించిన జంగయ్య లక్ష్మీశ్రీ దంపతులు.

# ఎమ్మెల్యే సోదరుడైన శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రూరల్ సిఐ అశోక్

★ మర్యాద పూర్వకంగా కలిసిన సిఐ



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన ఆర్.బి.ఎల్ ఫ్యాక్టరీ యజమాని ఐన శ్రీనివాస్ రెడ్డిని గురువారం నాడు తాండూరు రూరల్ సిఐ అశోక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీ వలనే అశోక్ తాండూరు రూరల్ సిఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే రూరల్ సిఐ, ఎమ్మెల్యే సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కూడా సిఐ అశోక్ కు పుష్పగుచం అందజేశారు. తాండూరు ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడడం తో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సిఐ అశోక్ తో పేర్కొన్నారు.

# పరిగిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో భారీగా కుళ్లిన మటన్ లభ్యం

- కల్తీ మటన్ విక్రయిస్తే చర్యలు తప్పవు....
- జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

పరిగి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): కల్తీ మటన్ విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం..ప్రశాంత్ వర్ధన్,సిబ్బంది మరియు పరిగి ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది అధికారుల నమ్మదగిన సమాచారం మేరకు పరిగి పట్టణం లోని విద్యానగర్ కాలనీ లో నివసిస్తున్నా మటన్ వ్యాపారి ఎండి. ఖలీల్ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 15 రోజుల క్రితం కట్ చేసి నిల్వవుంచిన మటన్ లభించినట్లు తెలిపారు. ఈ విషయం పైన మటన్ వ్యాపారిని విచారించగా ఎప్పటికి 15 నుండి 20 రోజుల వరకు అమ్ముడుపోయే మటన్ ను ఒకసారే కాట్ చేసుకొని మటన్ అమ్మే సమయం లో ఫ్రెష్ గా ఉండుటకు వినిగర్ కల్పిన నీళ్లలో ముంచి కల్తీ చేసి అమ్ముతున్నాలు తేలిందని పేర్కొన్నారు.

కల్తీ మటన్ అమ్ముతున్నందున తనిఖీలలో దొరికిన సుమారు 60 నుండి 70 కిలోల మటన్ ను సిజ్ చేసి పరిగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపినారు. జిల్లాలో ప్రజలు కల్తీ, నకిలీ ఆహారాలు పైన అవగాహనా కల్గి ఉండి తమ మరియి తమ కుటుంబకుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ, కల్తీ జరిగిన అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ సెల్ నంబర్ 8712583483 సమాచారం అందించాలని ఎస్పీ గారు తెలిపినారు.



# ఆపరేషన్ స్మైల్ ద్వారా 162 మంది బాలకార్మికుల విముక్తి

- వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



ఆపరేషన్ స్మైల్ టీంను అభినందిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి01): 162 మంది బాల కార్మికులకు విముక్తి లభించిందని జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఆపరేషన్ స్మైల్ - ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి నెల మొదటి రోజు ప్రారంభం అయి నెల మొత్తం కొనసాగిన నిన్నటితో ముగిసిన ఆపరేషన్ స్మైల్ లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి 162 మంది బాలకార్మికులను కాపాడటం చాలా గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేసి పసి పిల్లలను కాపాడటం జరిగిందన్నారు. మొత్తం 11 ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం జరిగిందని వివరించారు. జనవరి నెలలో మొత్తం162 మంది బాల కార్మికులలో 150 మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారని చెప్పారు. ఇందులో 44 మంది ఇతర రాష్ట్రాల చెందిన వారు కాగా, 44 మందిలో 42 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు. బాలకార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, కావున ప్రతి ఒక్కరు తమ ప్రాంతాలలో ఎవరైనా బాలకార్మికులను పెట్టుకున్న, బిక్షాటన చేయించిన, కర్మాగారాలు ఇతర చోట్లలో పనిలో పెట్టుకున్న వెంటనే పోలీస్ అధికారులకు గాని డైల్ 100 కి గానికి సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం ఎస్పీ ఆపరేషన్ స్మైల్ - లో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వెంకటేశం, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఐటీసీటి ఇన్స్పెక్టర్ రవి కుమార్, డిఎస్బి ఇన్స్పెక్టర్ డి.వి.పి రాజు, ఎస్ఐలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు నరేష్ కుమార్, ఆంజనేయులు, షఫీ, చైల్డ్ లైన్ నుండి ఆనంద్, మహేష్, లేబర్ డిపార్ట్మెంట్ నుండి వినాయక రావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జగదాంబ సేవాలాల్ ఆలయ 17వ వార్షికోత్సవం



జగదాంబ సేవాలాల్ ఆలయంలో పూజలు నిర్వహించిన కిషన్ నాయక్ దంపతులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి01):వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ తండాలో గల శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజు వారి ఆలయ 17 వార్షికోత్సవం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ఆలయ ధర్మకర్త కిషన్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు.నాలుగు రోజులపాటు కొనసాగే ఉత్సవాలతో వెంకటపూం తండాలో పండుగ వాతావరణం నెలకొంది.మాజీ పీఏసీఎస్ చైర్మన్ కిషన్ నాయక్,మాజీ కౌన్సిలర్ జమునబయి దంపతులు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ పూజారి మల్లేశం పంతులు వేదమంత్రోచ్చారణ మధ్య పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరణతో జగదాంబ సేవాలాల్ మహారాజులు ఎంతో ఆకర్షనీయంగా కనిపించారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని సేవాలాల్ ను దర్శించుకున్నారు. కిషన్ నాయక్ తో పాటు ఆయన పెద్ద కుమారుడు రవి నాయక్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ జగదాంబ ఆలయాన్ని దర్శించుకున్న వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగ్గరి వెంకటరెడ్డి, పరశురాం నాయక్ శ్రీకాంత్ తదితరులతోపాటు సీనియర్ జర్నలిస్టులు ఫ్యాటరవి, శ్రీధర్, వైద్యనాథ్, రఘు, దశరథ్, రాధా నాయర్ తదితరులు ఉన్నారు.

# మారేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 18లో గనులను తనిఖీ చేసిన మైన్స్ ఎడి జాకబ్

- లీజు పొందిన మ్యాప్ ప్రకారంగానే తవ్వకాలు ఉన్నట్టు ప్రకటన
- కానీ లీజు పొందిన స్థలం ఎవరికి అసైండ్ కాలేదు అని నిర్దాంచిన అధికారులు
- లీజ్ వేసినవారు 18 సర్వే నెంబర్ లో లావుని పట్టా కలిగిన రైతుతో ఒప్పందం చేసుకున్నారు




అక్రమ సుద్ద తవ్వకాలను పరిశీలిస్తున్న మైన్ ఎడి జాకబ్.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి01):పెద్దేముల్ మండల పరిధిలో ని మారేపల్లి గ్రామంలో (లీజు ఒకచోట తవ్వకాలు మరోచోట )అన్న శీర్షిక తో సోమవారం సూర్య దిన పత్రిక లో ప్రచురితమైన కథనానికి... మైన్స్ అధికారులు స్పనీదించారు. గురువారం మైన్స్ ఏ డి జాకబ్,ఎ జి తో కలిసి 18 సర్వే నెంబర్ లో సుద్ద తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాన్ని సందర్శించారు.మైనింగ్ జరుగుతున్న ప్రాంతం, మా దగ్గర ఉన్న మ్యాప్ తో సరిపోతుందని, కానీ ఆ భూమి రైతుదా లేక ప్రభుత్వ భూమి ఆ అన్నది తమకు తెలియదు అని, రైతుతో ఒప్పందం చేసుకున్న విషయం మాకు తెలియదు అని, అలాంటిది మా దృష్టికి వొస్తే తగిన చైర్యలు ఉంటాయి అని, ఇంకా ఈ బడా నాయకులు ఎక్కడైనా అక్రమ మైనింగ్ చేసిఉంటే వాటి పై కూడా తగిన చర్య తీసుకొని భారీగా జరిమానా విది స్తాము అని తెలిపారు.

# బస్టాప్‌ను వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలి

- డిపో మేనేజర్‌కు వినతి
- సర్పంచ్ కొంగర విష్ణువర్దన్‌రెడ్డి



డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ కొంగర విష్ణువర్దన్‌రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (పిభ్రవరి 01) : ఆరుట్ల గ్రామ కూడలి వద్ద ఉన్న బస్టాప్‌ను ప్రజల సౌకర్యార్ధం వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలని కోరుతూ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వద్ద ఉన్న బస్టాప్‌కు పక్కనే బ్యాంకు ఉండడం వలన బ్యాంకుకు వచ్చే ప్రజల ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేయడంతో బస్ డ్రైవర్‌లు ఇబ్బందులకు గురవుతున్నారు. కావునా ప్రజల సౌకర్యార్ధ్యం గ్రామంలోని వెంకటేశ్వర కాలనీ వద్దకు బస్సులు వచ్చే విధంగా చూడాలని కోరారు. డిఎంను కలిసిన వారిలో ఎంపిటిసి కావలి శ్రీనివాస్, గ్రామస్థులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అనిల్ రాజ్ ఉన్నారు.

# మోది చిత్రపటానికి పాలాభిషేకం...



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1):
బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వతంత్ర్య సమరయోధుడు, జన నాయకుడు, పేద వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రైతు హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన నాయిని బ్రహ్మ మహ నాయకుడు కర్పూరి ఠాగూర్ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఓబిసి మోర్చా మరియు నాయిని బ్రహ్మ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని మోది చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షులు సి. బీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. రాఘవరెడ్డి, కో అప్షన్ మెంబర్ జె.సిద్దప్ప, నాయకులు వేణు, శివరాజు, జైపాల్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, శంకర్, ఆనంద్‌రావు, డి.రాజేష్, శివరాంరెడ్డి, రంగబాబు, అనిల్, నాయిని బ్రహ్మ నాయకులు మాణీక్, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

కీసర,మేజర్ న్యూస్:కీసర మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు కొలువుదీరనున్నారు. జనవరి 31తో గ్రామ పంచాయతీలకు సర్పంచ్, పాలకవర్గం పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు.

కీసర మండల ప్రత్యేక అధికారులు వీరే....

1. గ్రామం అంకిరెడ్డి పల్లి : అశోక్ కుమార్ (తహసీల్దార్ కీసర)
2. గ్రామం భోగారం : రాజేందర్ (జిల్లా సివిల్ సప్లిస్)
3. గ్రామం చీర్యాల్ : పద్మాజ రాణి (డి.ఆర్ .డి.వో)
4. గ్రామం గోధుమకుంట : రవీందర్ (జనరల్ మ్యానేజర్ జిల్లా ఇండస్ట్రీస్)
5. గ్రామం కరీంగుడా : లింగ స్వామి (జిల్లా ఎ. డి మైన్స్)
6. గ్రామం కీసర : నంద కిషోర్ ( ఎంపీవో ఘట్కేసర్)
7. గ్రామం నర్సంపల్లి : పి.గ్యామ నాయక్ (ఎంపిడివో కీసర)
8. గ్రామ రాంపల్లి దాయర : శశిధర్ ( ఎం.ఈ.ఓ కీసర)
9. గ్రామం తిమ్మాయిపల్లి : గ్యామ నాయక్ (ఎంపిడివో కీసర)
10. గ్రామం యాద్గార్ పల్లి : ప్రభావతి (జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లేబర్)

లుగా బాధ్యతలు తీసుకోనున్నారు.

# సర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల పదవీకాలం ముగియడంతో సర్పంచులను సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు గ్రామ అభివృద్ధి కొరకు ఎంతో కష్టపడి పని చేశారన్నారు వారి సేవలు మరువలేని వి అన్నారు.

ముందు ముందు మరి ఎన్నో పదవులు చేపట్టి గ్రామ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, జడ్పిటిసి కోట్ల మైపాల్, వైస్ ఎంపీపీ మేపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాతమోహన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రమాదరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, ఎంపీటీసీలు కేశవరెడ్డి, ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారోత్తం రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘన సన్మానం

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా మాదారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కళ్లెం మహేందర్, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను సన్మానించిన పరిగి మండల ఎంపీపీ కరణం అరవింద రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్,పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, ఈశ్వరప్ప, రవికుమార్,శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

సర్పంచ్ పదవి అనేది గ్రామప్రజల ద్వారా ఎన్నుకోబడి నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ తమ గ్రామాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు ప్రతి గ్రామ సర్పంచ్ చేస్తారని అన్నారు. రాములు, కూడా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు తన దృష్టికి తీసుకురాక ముందే ఆ సమస్యను పరిష్కరించి గ్రామ



ప్రజల మనసులో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం చెన్నయ్య,చాకలి రాందాస్, మాధారం గ్రామ యువనాయ కులు, ముప్పి శ్రీనివాస్, మంగలి, శ్రీనివాస్,కళ్లెం అమర్, శివగాళ్ల అంజయ్య, పద్మరం నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత కోదండరాంపై మాజీ సీఎం కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారు

## • జనసమితి పార్టీ నేత సోమశేకర్ మండిపాటు



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః తెలంగాణ ఉద్యమ నేత కోదండరాంపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని తాండూరు నియోజకవర్గం జనసామితి పార్టీ కన్వీనర్ సోమశేకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు ఒక ప్రకటన విడుదల చేసారు. కోదండ రామ్ కు ఎమ్మెల్సీ పదవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేయడంతో మాజీ సీఎం కేసీఆర్ అడ్డుపడుతూ కుట్ర,కుతంత్రాలకు తెర లేపారని ఆయన అన్నారు.కేసీఆర్ ముందస్తు ప్రణాళికతోనే కోదండరాం ప్రమాణ స్వీకరాన్ని వాయిదా వేస్తూ కోర్టులో కేసు వేశారని ఆయన ఆరోపించారు. ఉద్యమనేత చట్ట సభల్లోకి వస్తే కేసీఆర్ కు వణుకు మొదలయ్యింది అని,గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను బయటకి వేస్తారని,కోర్టులో కేసు వేయించారని ఆయన ఆరోపించారు.కేసీఆర్ నీచ రాజకీయాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్లు సోమశేకర్ పేర్కొన్నారు.కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మార్పు రాలేదని,మునుముందు ప్రజలే ఆయనకు గుణపాఠం చెప్తారని,ఇప్పటికైనా నియంత పోకడలకు స్వాప్తి చెప్పాలని సోమశేకర్ వెల్లడించారు.

# సర్పంచ్ బండ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి సేవలు గుర్తించుకోవాలి



పారిశుద్ధ్య కార్మికులకు తులబారం చేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః సర్పంచ్ బండ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి సేవలు గుర్తించుకోవాలని సహారా యూత్ సభ్యులు సర్పంచ్ బండ నవనీత విష్ణువర్ధన్ రెడ్డిలను సన్మానించారు. గురువారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బండ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి లను పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా గజమాలతో సన్మానించారు మరియు ఉప సర్పంచ్‌తో పాటు పాలకవర్గాన్ని సన్మానించి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు తులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదేళ్ల పదవి కాలంలో గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ సేవలు మరువలేని వన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన సర్పంచులు తన పదవి నుండి దిగిపోయే ముందు సన్మాన కార్యక్రమం చేయడం అభినందనీయం ఐదేళ్లపాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచ్ సేవలు ప్రజల్లో గుర్తిండి పోతాయి అన్నారు. అనంతరం టేకులపల్లిలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు తులాభారం నిర్వహించిన గ్రామ సర్పంచ్ బి నవనీత విష్ణువర్ధన్ రెడ్డి సొసైటీ చైర్మన్ బివిష్ణువర్ధన్ రెడ్డి. ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు డా కూరి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, పంచాయతీ పాలకవర్గం పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

# ఎమ్మెల్యే దృష్టికి రైతుల కరెంటు సమస్యలు

## ★ రైతులకు కరెంటు సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యస్ (ఫిబ్రవరి 01)ః యాలాల మండల కేంద్రంలో యాలాల గోవిందరావుపేట్ రైతుల గ్రామాలకు కరెంటు సమస్యలు గత కొన్ని సంవత్సరాల నుండి ట్రాన్స్ఫార్మ్‌లు లేక అనేక ఇబ్బంది పడిన రైతులు వారి ఆధ్వర్యంలో రాజేందర్ రెడ్డి జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబ స్థానిక శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిని కలవడంతో యాలాల గోవిందరావుపేట్‌కు రెండు ట్రాన్స్ఫర్మార్లు మంజూరు చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాటాడుతూ రైతులకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మోహన్ కిష్టారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,యాలాల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపుల్ నాగయ్య,రైతులు బసప్ప,బాలప్ప,సంజప్ప, ఉప్పరి కిష్టప్ప, ఉప్పరి సాయిలు,గంతల్ ఆహేమాద్, మొయిజ్,శంకారం లాలు,గొల్ల చందు, గోనెగారి చిన్న,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్‌లోని గ్రామాలకు ప్రత్యేక అధికాలు



చౌడాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచుల పదవీకాలం జనవరి 31 తో పదవి కాలం ముగిసిపోవడంతో వీరి స్థానాల్లో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. దాంట్లో భాగంగా చౌడాపూర్ మండల పరిధిలోని గతంలో నవపేట్ మండలం నుండి చౌడాపూర్ మండలంలో కలిసిన గ్రామాలకు గాను మరికల్,కొత్తపల్లి గ్రామాలకు ఎం బద్రు,చిన్న మేఘ్య తండా భాగ్యశ్రీ, బంగ్రం పల్లి,అగ్రహారం నీలిమ,కన్మన్ కాల్వ కె.వి.కె నాగరాజు, మల్కాపూర్ శామ్యూల్వా ఖాన్,చాకల్ పల్లి,నీర్సబ్ తండా, మల్లికార్జునరావు, పుర్సంపల్లి, లింగన్నపల్లి, సిహెచ్ మధు, కొత్తపల్లి తండా, కిష్టం పల్లి గ్రామాలకు గాను ఎం మహేష్‌ను నియమించారు.కుల్కచర్ల మండలాల నుండి వచ్చిన గ్రామాలకు గాను చౌడాపూర్,ఇర్లవాగ్ తండ,భజ్య నాయక్ తండ, గ్రామాలకు గాను ఉపేందర్, బోర్య హీమ్యా నాయక్ తండ, గోగ్యానాయక్ తాండ, లింగంపల్లి, మక్త వెంకటాపూర్, బి ప్రబులు, విఠలాపూర్, వాల్య నాయక్ తండ,అ డవి వెంకటాపూర్, వీరాపూర్ మందిపాల్ గ్రామాలకు గాను కే భాగ్య వంటి గజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులను కలెక్టర్ నియమించారు.

# 36 గ్రామ పంచాయతీలకు 7 మంది ప్రత్యేక అధికారులు నియమాకం

## ఎంపిడిఓ రమేష్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): బషీరాబాద్ మండలం పరిధిలోని 36 గ్రామపంచాయతీలకు ఏడు మంది ప్రత్యేక అధికారులను ఇన్చార్జిగా నియ మించిన జిల్లా కలెక్టర్. 1), (రాములు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ డివిజన్ తాండూర్‌బహ దూర్ పుర్, బహదూర్ పుర్ తాండ, బషీరాబాద్, భోజ్యా నాయక్ తండ,2) ఎంపీడీవో బషీరాబాద్,రమేష్‌వాల్య నాయక్ తండ, దమర్చైడ్, ఎక్మై, రెడ్డి ఘనపూర్, గొట్టిగా కలన్, జలల్ పూర్, జీవంగి,3)డిప్యూటీ ఇంజనీర్ తాండూర్, విజయ్ కుమార్ గొట్టిగా కుర్దు, హాంక్య నాయక్ తాండ, ఇస్మాయిల్ పూర్, అల్లాపూర్ ,4)తహసిల్దార్ బషీరాబాద్ వెంకట్ స్వామి,మైల్వార్, మాసంన్ పల్లి, మంతన్ గౌడ్, మంతన్ గౌడ్ తాండ, మంతటి,5)డిప్యూటీ తాసిల్దార్ వెంకటేష్‌బాబు నాయక్ తండ, కంసాన్పల్లి (బి), కంసాన్పల్లి (ఎం), 6)అగ్రికల్చర్ ఏవో సూర్య ప్రకాష్‌కాసిం పూర్, కొర్విచైడ్, కొర్విచైడ్ గని, కోత్లపూర్, క్యాద్గిరా. 7)హాతీరం. వెటర్ని సర్జన్ అసిస్టెంట్,మర్పల్లి, నంద్యా నాయక్ తాండ, నవల్గా, నవాడ్గి, నీలపల్లి, పర్వత్ పల్లి, గ్రామాలకు ఇన్చార్జిలుగా బాధ్యతలు ఇస్తున్నట్లు ఎంపీడీవో రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధిలో ముందడుగు చౌలపల్లి గ్రామపంచాయతీ

**గ్రామఅభివృద్ధిలో ప్రజలు వార్డు సభ్యుల సహకారం మరవలేనిది ▸▸ గ్రామ ప్రజలకు అధికారులకు అభినందనలు ▸▸ చౌలపల్లి సర్పంచ్ గూడ వీరేశ్**



కేశంపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): గ్రామ పంచాయతీ అభివృఎద్ధిలో గ్రామ ప్రజల , అధికారుల సహకారం మరవలేనిదని కేశంపేట మండలం చౌలపల్లి గ్రామ సర్పంచ్ గూడ వీరేశ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవికాలం పూర్తి అయిన సందర్భంగా గ్రామస్తులతో పాటు ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, అధికారులు సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయితీ పాలకవర్గ సభ్యుల సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్ గూడ వీరేశ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామంలో అభివృఎద్ధి పనులు చేశామని తెలిపారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించామని వివరించారు. గ్రామంలో పచ్చదనం పెంపోందించేందుకు మెక్కలు నాటామ ని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతకు పంచాయతీ కార్మికులు నిరంతరం కృఎషి చేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీవో రవిచంద్రక మార్ రెడ్డి, ఎంపీవో నర్సింలు, పంచాయతీ రాజ్ ఏఈ భూపాల్, టీఏ నీలకంఠబాబు, అజీజ్, అంగన్ వాడీ టీచర్లు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## - 200 మందికి వైద్య సేవలు
## - వార్డు సభ్యులు కొండపురం నాగరాజు

యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో కామినేని ఆసుపత్రి యజమాన్యం ద్వారా వార్డు సభ్యులు కొండపురం నాగరాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు. సుమారు 50 మందికి శాస్త్ర చికిత్సలు చేసినట్టు పేర్కొన్నారు. 16 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి. కళ్ళజోడు అవసరం ఉన్నవారికి వెయ్యి రూపాయలు ఖర్చు అవ్వగా.. అందులో సగం 500 నాగరాజు భరించాడు. మెడిసిన్ ఉచితంగా పంపిణీ చేశారు. వృఎద్ధులకు బీపీ షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోగి కార్ రమేష్. పెరుమండ్ల విక్రం.



గడ్డం దయాకర్. మేడిపల్లి సురేందర్. శర్మ. జాపాల శ్రీనివాస్. భద్రమోని సురేష్ శ్రీనాథ్ .గజ్జ మధుకర్. ఎడ్ల శ్రీకాంత్ .మారోజు శ్రీకాంత్. సైతాన్. బాలరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కార్

**▸▸ నిర్మలా సీతారామన్ ప్రసంగం అబద్దాలపుట్ట ▸▸ ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ ధ్వజం**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని ఆల్ ఇండియాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, అమలు చేస్తున్న శ్రామిక తిరోగమన విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 16న దేశవ్యాపితంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు వెల్లడిచారు. కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళనలు గ్రామీణ బంద్, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని గురువారం సత్యనారాయణ రెడ్డి భవన్, హిమాయత్‌నగర్‌లో సదస్సు జరిగింది. ముఖ్యఅతిగా పాల్గొన్న అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ పార్లమెంటులో ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామికవర్గానికి, ప్రజలకు ఎంతమాత్రం దోహదం చేయదని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ సాక్షిగా నిర్మలాసీతారామన్ చేసిన ప్రసంగం అబద్దాల పుట్టగా అభివర్ణించారు. వేతనాలు పెంచకుండా, ఉపాధి కల్పించకుండా ఉద్యోగాలు ఇవ్వకుండానే ఉద్యోగాలు ఇచ్చామని పార్లమెంటులో పచ్చి అబద్దాల ప్రసంగం కొనసాగించటం సిగ్గుచేటన్నారు. కేంద్రబడ్జెట్ ఆదానీకి, అంబానీకి తప్ప శ్రామికవర్గానికి ప్రజలకు ఎంతమాత్రం మేలు చేసే విధంగా లేదని ఆరోపించారు. 50శాతం పేదరికి తొలిగిపోయిందని నిర్మలా సీతారామన్ ప్రకటించటాన్ని అమర్‌జిత్ కౌర్ తప్పుబట్టారు. వేతనాలు 50శాతం పెరిగాయని, కాంట్రాక్ట్ విధానాన్ని తొలగించి రెగ్యులరైజ్ చేసామని ఘోరమైన అబద్దాలు చెప్పారని ఆరోపించారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కి సర్కార్ విద్యావంతులెన నిరుద్యోగులతో చెలగాటం ఆడుతుంది తప్ప ఒక్క ఉద్యోగం ఇచ్చిన దఖాలాలు లేవని అన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డు ప్రకారం ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. రైతుల జీవితాలు దుర్మర్గంగా మారాయని ఆరోపించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన డాక్యుమెంట్‌గా అమర్‌జిత్‌కౌర్ అభివర్ణించారు. యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయకుండా, 4 కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులపై ఉక్కుపాదం మోపిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. అయోధ్యలో మందిరం పూర్తికాకుండానే రామమందిర ప్రారంభోత్సవం చేసి రాముని పేరిట రాజకీయం చేస్తూ మళ్ళీ ఎన్నికల్లో విజయం సాధించాలన్న దుర్భిద్ధితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అమర్‌జిత్ కౌర్ పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మికుల ప్రజల పక్షాన లేడని, ఆదానీ, అంబానీ వైపు ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు యం.డి.యూసుఫ్ మాట్లాడుతూ అన్ని సెక్టార్‌లతో పాటు గ్రామీణ సమ్మె నిర్వహించాలని కార్మికవర్గానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. 73 రకాల పనిచేసే వారికి 73 రకాల జి.ఓ. జారీ చేయకుండా కార్మిక వ్యతిరేక చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ కార్పొరేట్‌లకు పెట్టుబడిదారులకు మేలుచేసే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా రైతు వ్యతిరేక 3 చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. ఇప్పటికి 47కోట్ల మంది కట్టెలతో వంట చేసుకుంటున్నారని, ఇంతకంటే పేదరికానికి ఉదాహరణ ఏమిటని బాల్‌రాజ్ నిలదీశారు. పేదల, కార్మికుల, రైతు వ్యతిరేక ప్రభుత్వ మోడీని గద్దె దించేందుకే ఈ నెల 16న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా స్వాగతోపన్యాసం చేయగా వేదికపై బి.చంద్రయ్య, పి.ప్రేంపావని, ఎఐటియుసి సీనియర్ నాయకులు వి.యస్.బోస్, రామాంజనేయులు, ఓరుగంటి యాదయ్య వేదికపై ఆశీనులుకాగా ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి వందన సమర్పణ చేశారు.

# సర్పంచ్ జగదీష్‌కి శాలువాతో ఘనంగా సన్మానం

**-5 సం. లలో గ్రామ అభివృద్ధి కృషి**

**-ప్రజాసేవ వెలకట్టలేనిది... పాలకవర్గాన్ని అభినందించిన గ్రామ ప్రజలు**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01): సర్పంచు పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా మాజీ సర్పంచ్ జగదీష్ కు శాల్వాతో ఘనంగా సన్మానించారు. గురువారం అనంతరం ఉప సర్పంచ్ గోవర్ధన్. వార్డు సభ్యులను గ్రామ ప్రజలందరూ కలిసి సన్మానించారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి ప్రభుత్వంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి నాయకత్వంలో కొత్తగా గ్రామపంచాయతీ తక్కల్లపల్లి తండా ఏర్పడడంతో తొలి సర్పంచ్ గా నన్ను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ కృఎతజ్ఞతలు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నాయకత్వంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ గ్రామంలో ఇంటింటికి సరిపడే నీళ్లు. వైకుంఠధామాలు. డంపింగ్ యార్డు. సిసి రోడ్లు. డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కోసం కృఎషి చేశానని ప్రజలకు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో చాలా అద్భుతమని తెలిపారు. పల్లె ప్రగతిలో అద్భుతమైన పచ్చదనాలను తీర్చిదిద్దడంలో అమోఘమైందన్నారు. కొత్త గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేయడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామ ప్రజలకు ఎంతో సహకరించడం.. ప్రజాసేవలో మర్చిపోలేని ఘటన అని ఆయన ప్రజలతో ఆవేదనతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ టీకాకు కేంద్ర బడ్జెట్ ప్రోత్సాహం

**- అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో గర్భాశయ క్యాన్సర్ టీకా ఆవశ్యకతను గుర్తించడం అభినందించదగ్గ విషయమని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ర్భాశయ క్యాన్సర్ అనేది మహిళలకు తీవ్రమైన సమస్య అన్నారు. ఇది అధిక మరణాలకు, వ్యాధులకు దారితీస్తుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణలో ఈ చర్య పురోగతిని సూచిస్తుందన్నారు. తల్లి ఆరోగ్యానికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు. దానిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు టీకాలు వేయడాన్ని బడ్జెట్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా బాలికలకు సకాలంలో టీకాలు వేయడానికి, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు. మావంతుగా స్త్రీ శ్రేయస్సును దృఎష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాల ద్వారా గర్భాశయ క్యాన్సర్ టీకాపై అవగాహన పెంచడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్లో తప్పనిసరిగా బూస్ట్ ఉంటుందన్నారు. తంలో అవగాహన లేకపోవడంతో టీకాలు వేసుకోలేదన్నారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో ఆరోగ్య రంగంలో 12.59 శాతం పెరుగుదల ఉందన్నారు.

## సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు కన్నుమూత

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రముఖ రచయిత, నాటక కర్త, అనువాదకులు గోవిందరాజు రామకృఎష్ణారావు గురువారం హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. కృఎష్ణాజిల్లా కాజా లో 1929 సంవత్సరంలో జన్మించిన రామకృఎష్ణారావు 1950 సంవత్సరంలో మద్రాస్ లో అనువాదకునిగా ఔద్యోగిక జీవితం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం కార్యదర్శిగా, అనువాద శాఖ సంచాలకునిగా సేవలందించారు. 1981 సంవత్సరంలో మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసింది మొదలు సినారే సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృఎతిక మండలి అధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యులుగా, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా ఏ హోదాలో సేవలు అందించినా గోవిందరాజు రామకృఎష్ణారావు ప్రత్యేక అధికారిగా సినారె వెంట ఉన్నారు. కథలు, నవలలు, నాటకాలు, బాలసాహిత్య రచనలు, అనువాద రచనలు వెలువరించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సతీమణి ఈమధ్యనే మరణించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అంబర్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు రామారావు తెలిపారు.గోవిందరాజు రామకృఎష్ణారావు మరణం పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. డా. సి.నారాయణరెడ్డి పరిషత్ అధ్యక్షులుగా సేవలందించిన కాలంలో రామకృఎష్ణారావు కార్యక్రమ సలహాదారుగా చేసిన కృఎషి ఎన్న దగిందని అన్నారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి కుటుంబం కూడా సంతాపం తెలిపింది.

# నేటి నుంచి పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన

**● షామిర్ పేట,ఎంసి పల్లి మండలాల**

**గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం**

షామిర్ పేట మేజర్, న్యూస్(ఫిబ్రవరి, 01):ఫిబ్రవరి 1వ, తేదీ నుంచి గ్రామాల్లో సర్పంచుల పదవి కాలం పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్ గౌతం గ్రామ పంచాయతీలకు వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

షామిర్ పేట మండల గ్రామ పంచాయతీలకు:...

అలియాబాద్ గ్రామ పంచాయతీకి షామీర్పేట తాసిల్దార్ సత్యనారాయణ, బాబా గూడ కు జిల్లా ఆడిట్ అధికారి వెంకటేశం, బొమ్మ రాసిపేట పంచాయతీకి ఎంపీడీవో వాణి గురుదాస్, లాల్ గాడి మలక్పేట పంచాయతీకి రోడ్లు బోనాల శాఖ ఏఈ శ్రీనివాసమూర్తి, మజీద్పూర్ పంచాయతీకి జిల్లా మత్స్యశాఖ అధికారిని పూర్ణిమాసింగ్, మురహరి పల్లి పంచాయతీకి డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న లక్ష్మి, పొన్నాల పంచాయతీకి వ్యవసాయ అధికారి రమేష్, షామీర్పేట్ పంచాయతీకి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని విజయలక్ష్మి, తుర్కపల్లి పంచాయతీకి ఎస్ డి సి సైదులు, యాడారం పంచాయతీకి ఎంపీఓ మంగతాయారు లను నియమించారు. మూడు చింతలపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలకు:..

అద్రాస్ప్ పల్లి,అనంతారం పంచాయతీలకి ప్రత్యేక అధికారిగా ఎంపీఓ సునీత,




జగన్ కూడా పంచాయతీకి తాసిల్దార్ వాణి రెడ్డి.

కేశవ పూర్ పంచాయతీకి ఎంపీడీవో వత్సల దేవి. కేశవరం పంచాయతీకి ఎంపీడీవో వత్సల దేవి. కొల్తూరు పంచాయతీకి తాసిల్దార్ వాణిరెడ్డి. లక్ష్మాపూర్ పంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ. లింగాపూర్ తండా పంచాయతీకి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్. పంచాయతీకి డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతి. నాగిశెట్టిపల్లి పంచాయతీకి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్. నారాయణపూర్ పంచాయతీకి జిల్లా సివిల్ సప్లై మేనేజర్ జి రాజేందర్. పోతారం పంచాయతీకి వ్యవసాయ అధికారి మాధవి లత. ఉద్దమర్రి పంచాయతీకి వ్యవసాయ అధికారిణి కృష్ణవేణి లను నియమించారు.

## ఘట్కేసర్‌లో అక్రమ హెూర్డింగ్‌లపై చర్యలు తీసుకోవాలని

**హెచ్ఎండిఏ కమిషనర్‌కు మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ ఫిర్యాదు**

ఘట్కేసర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 01):ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన హెూర్డింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ హెచ్ఎండిఏ కమిషనర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. ఘట్కేసర్ పట్టణం పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా సేకరించిన భూమిలో ఏర్పాటైన యంనంపేట్ చౌరస్తా స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా రాత్రికి రాత్రే స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అతని అనుచరుల సహకారంతో భారీ హెూర్డింగ్లను నిర్మించారని, సదరు హెూర్డింగ్లను వ్యాపార సంస్థలకు ఇతర అద్దెలకిస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిర్మించిన భారీ హెూర్డింగ్ లతో ప్రజలు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని, పూర్తిస్థాయిలో విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు హెూర్డింగ్లను తొలగించాలని కోరారు.

## దామగుండం పాలకమండలికి దరఖాస్తుల ఆహ్వానం

**● ఈవోటి నరేందర్**




పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయానికి ట్రస్టు బోర్డు సభ్యుల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఈవోటి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలోని అతి పురాతన ప్రసిద్ధిగాంచిన దామగుండం రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి నియామకం కోసం దేవాదాయ శాఖ వారు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు ఉప కమిషనర్ దేవాదాయశాఖ హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు 20 రోజుల్లో ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని తెలిపారు.

# స్కూటీని ఢీకొన్న లారీ...

## ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఇంజనీరింగ్ విద్యార్థిని కాళ్లు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 01) : ఓ ఇంజనీరిగు విద్యార్థినిని లారీ వెనుకాల నుంచి ఢీకొట్టిన ప్రమాదంలో రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయిన సంఘటన పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బీ. రాజువర్మ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... నాగారం మున్సిపల్, రాంపల్లికి చెందిన పతంగీ హర్షిత(20) పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధి యంనంపేట్ శ్రీనిధి ఇంజనీరింగు కళాశాలలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గురువారం మధ్యాహ్నం కళాశాలలో పరీక్ష రాసి స్కూటీ(టీఎస్ 08 జీసీ 6210)పై తిరిగి ఇంటికి వెళ్ళుతుండగా, యంనంపేట్ సమీపంలో ఘట్కేసర్ నుంచి రాంపల్లి వైపుకు వెళ్ళుతున్న లారీ(టీఎస్ 30 టీ 3949) నిర్లక్ష్యంగా నడుపుతూ వెనుకాల నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ ఒకవైపు దూరంగా పడగా హర్షిత కాళ్ళపై నుంచి లారీ వెళ్ళింది.

ఆమె రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యి తీవ్ర రక్తస్రావమైంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని హర్షితను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యంగా లారీ నడిపిన డ్రైవర్ను అదుపులోకి తీసుకోని, లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హర్షిత తండ్రి పతంగీ వెంకట సుబ్బారావు రైల్వే ఉద్యోగి. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## కిష్టాపూర్‌లో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః

దోమ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్‌లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రతినిధుల ద్వారా యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ప్రారంభమైంది. పర్యావరణాన్ని పరిరక్షించుకొని భావితరాలకు అందించే బాధ్యత మనపై ఉందని ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## యుబిఐ ఎస్ఎల్ యాజమాన్యంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

**క్రెడిట్ కార్డు వర్చువల్ ఎత్తివేత పేరుతో 450 మంది ఉద్యోగుల తొలగింపు**

UBI Services Ltd
We Dream For You

హైదరాబాద్ మేజర్‌న్యూస్ :వర్చువల్ ఎత్తివేత పేరుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీస్ లిమిటెడ్ లోని భాగమైన క్రెడిట్ కార్డు వర్చువల్ ఎత్తివేత పేరుతో 450 మంది ఉద్యోగులను తొలగించడం దారుణమని ప్రైవేట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రేమడాల క్రాంతి రణధీవే గురువారం నాడు పత్రికా ప్రకటనలు తెలిపారు. ఉద్యోగులతో పెట్టి చాకిరి చేయించుకుని గత మూడు నెలలుగా వారికి సగం జీతాలు ఇచ్చి ఇన్సెంటివ్ లు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెట్టి నేడు కంపెనీ ఎత్తేస్తున్నామని ప్రకటించడం సరికాదన్నారు ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్న యు బి ఐ ఎస్ ఎల్ యాజమాన్యంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో సుల్తాన్ బజార్‌లోని యుబిఐ ఎస్ఎల్ ఆఫీస్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## రాగా ఫైన్ ఆర్ట్స్ మ్యూజిక్,డ్యాన్స్ ఫెస్టివల్...

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః

రాగాఫైన్ఆర్ట్స అకాడమీ (రంజని/ వ్యవస్థాపకురాలు),ఇమ్మాయమ్ ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో 10వ ఈవెంట్‌ను త్యాగరాయగానసభలో నిర్వహించారు. ముమ్మారెడ్డి ప్రవీణ కుమార్(ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసారు),కేంద్రీయ విద్యాలయ భువనగరి ప్రిన్సిపాల్ చంద్రమౌళి,కేంద్రీయ విద్యాలయం బేగంపేట్ శంకర్‌రామిశెట్టి,హేమప్రసాద్.ఎస్(ధరణి కన్‌స్ట్రక్షన్స్) పాల్గొన్నారు.పిల్లలకు స్టడీతో పాటు కళలు నేర్పించాలని,రంజని మేడం మోటివేషన్‌తో భరతనాట్యంలో శిక్షణ ఇస్తూ బాలలను మంచి స్టేజ్‌కు తీసుకువస్తున్నారని రంజనిని ముమ్మారెడ్డి ప్రవీణ్‌కుమార్ అభినందించారు.సప్తస్వర మ్యూజికల్స్ అధ్యక్షుడు బీఎస్ చక్రవర్తి మ్యూజిక్ క్యాక్రమాన్ని సమన్వయం చేసారు.రంజని సినీగీతాలను మధురంగా ఆలపించారు.బాలల భరతనాట్యం మనోహరంగా సాగింది.ఈకార్యక్రమంలో రాగనాట్య అవార్డ్సు-2024ప్రదానం చేసారు.

## అంచనాలకు ఆమడ దూరంలో బడ్జెట్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ ః కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనాలను అందుకోలేకపోయిందని అపోలో గ్రూప్ హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ కే హరి ప్రసాద్ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, దేశం స్థిరమైన వృ్ద్ధికి సిద్ధంగా ఉందని స్పష్టమైందన్నారు. ఆరోగ్య రంగంలో బాలికలకు గర్భాశయ టీకాలు వేయడం స్వాగతించదగిన విషయమన్నారు. గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళల్లో ముఖ్యంగా దిగువ మధ్య తరగతి కుటుంబాలలో అత్యంత సాధారణ రకం క్యాన్సర్ అన్నారు. వ్యాక్సిన్ దీనిని నివారిస్తుందన్నారు. ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక రంగంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. తల్లి, శిశువు ఆరోగ్యంపై దృ్ష్టి పెట్టడం మంచిదేనన్నారు. దేశ ఆరోగ్య సూచికను మెరుగుపరుస్తుందని తెలిపారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం కోసం ఆయ్మ్మాన్‌భారత్ గొప్ప కార్యక్రమం అన్నారు. ఇది దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధ్యతలు చేపట్టిన హర్కర వేణుగోపాల్

దుందిగల్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులుగా నియమితులైన హర్కర వేణుగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార పగ్గాలు చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ వచ్చే లోక్ సభ సమరంపై దృ్ష్టి పెట్టిందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృ్షి చేస్తున్నామని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృ్షి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మల్కాజ్ గిరి పార్లమెంట్ నుండి అవకాశం కల్పించండి

హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు.